ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 11.04.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పూలేకు నివాళులర్పించారు. మహిళా విద్య, కుల వివక్షకు వ్యతిరేకంగా పూలే చేసిన పోరాటాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కొనియాడారు.

2. కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా పాలన కొనసాగిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు.

3. అంతర్జాతీయ ఆర్థిక దిగ్గజాలు గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లను ఏర్పాటు చేయడానికి హైదరాబాద్ ను ప్రధాన నగరంగా ఎంచుకుంటున్నాయని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

4. నారీ శక్తి వందన అధినియం బిల్లు కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన కృషిని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ప్రశంసించారు.

**కిషన్ రెడ్డి**

మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి ఉత్సవాల సందర్భంగా లాలాపేటలోని కార్తిక గార్డెన్స్ లో దివ్యాంగులకు అవసరమైన పరికరాలను

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పంపిణీ చేశారు. రెండు కోట్ల రూపాయల విలువైన బ్యాటరీ ఆధారిత మూడు చక్రాల సైకిళ్లను వీల్ ఛైర్లను వినికిడి పరికరాలను స్మార్ట్ ఫోన్ లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిబద్ధతను కొనియాడుతూ, విద్యా, ఉద్యోగాలలో దివ్యాంగులకు రిజర్వేషన్ 3 నుండి 4 శాతానికి పెరిగిందన్నారు. దివ్యాంగులపై వేధింపులను నివారించేందుకు ఎస్సీ, ఎస్టీ యాక్ట్ తరహాలో చట్టాన్ని రూపొందించామన్నారు. ప్రజా రవాణా కేంద్రాల్లో దివ్యాంగులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ర్యాంపులను, ఇతర సదుపాయాలను ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి ప్రాధాన్యతని ఇచ్చారన్నారు.

డెస్క్

**DISTRICT PHULE:**

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలో అణగారిన వర్గాలకు విద్య, సమానత్వం, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే సేవలు దేశానికి అమూల్యమని పేర్కొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో బిసి సంజీవ శాఖ ఆధ్వర్యంలో  నిర్వహించిన కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక సమానత్వం, విద్యా వ్యాప్తి కోసం జీవితాంతం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే దేశానికి మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు.

దేశంలో సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టిన మహనీయులలో మహాత్మా జ్యోతిరావు పూలే అగ్రగణ్యులని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. కుల వివక్ష, అణచివేత, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన జీవితాంతం పోరాడారన్నారు.

అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోని రుగ్మతలను పారదోలేందుకు మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి అమోగమని నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అడుగడుగునా అవరోధాలు, అవమానాలు ఎదురైనప్పటికీ ఏమాత్రం వెనకడుగు వేయకుండా ఎంతగానో శ్రమించారని అన్నారు.

PTC’s, BHONGIR, RS, KGDM, KMR, NZB

**కేటీ రామారావు**

సమాజంలోని అన్ని వర్గాలను మోసం చేసిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విమర్శించారు. కొత్తగా ఎన్నుకున్న మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్, సర్పంచ్ లను సన్మానించే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ పార్టీని తిరస్కరిస్తారని అన్నారు. రాజకీయ అధికారం అశాశ్వతమైనదని ఆ  నిజాన్ని రేవంత్ రెడ్డి గమనించట్లేదని అన్నారు. ప్రస్తుత

ప్రభుత్వం అప్రజాస్వామిక పరిపాలనకు, ఓటర్ల పట్ల నిర్లక్ష్య వైఖరికి ప్రజలు తప్పక గట్టి గుణపాఠం చెప్తారని అన్నారు.

డెస్క్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో, వ్యసన నివారణ కేంద్రాన్ని కలెక్టర్ అంకిత్ కి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలని తీసుకోవడం ఆరోగ్యానికి కాక సమాజానికి, కుటుంబానికి కూడా హానికరమని అన్నారు. అదే ఆసుపత్రిలో వ్యసన చికిత్స కేంద్రాన్ని కూడా కలెక్టర్ ఈరోజు ప్రారంభించారు. వ్యసనాలతో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య సేవల ద్వారా, చికిత్సను, పునరావాస సేవలను ఈ కేంద్రం అందిస్తుందని ఆయన తెలిపారు.

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం

**శ్రీధర్ బాబు**

ప్రపంచ ఆర్థిక దిగజాలు హైదరాబాద్ ను తమ కేంద్రాలు GCC లను స్థాపించడానికి హైదరాబాద్ ను ఎంచుకుంటున్నాయని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాదులో, న్యూయార్క్ కు చెందిన పికో టెక్నాలజీ GCC ఏర్పాటుపై సంస్థ ప్రతినిధులతో ఈరోజు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ఆయన సమావేశమయ్యారు. బెంగళూరు, ముంబైలతో పోలిస్తే హైదరాబాద్‌లో నైపుణ్యం గల ప్రతిభావంతులు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు ఎక్కువని,

తక్కువ కాలుష్య స్థాయిలు ప్రధాన ఆకర్షణలని మంత్రి అన్నారు. టెక్నాలజీ, ఆర్థిక సేవల కోసం ఈ నగరం ప్రపంచకేంద్రంగా కొనసాగేలా చూసేందుకు, ప్రభుత్వం రాబోయే 20 సంవత్సరాలకు దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల ప్రణాళికలను అమలు చేస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు.

**డెస్క్**

**నారీశక్తి - డీకే అరుణ**

నారీశక్తి వందన అధినియం మహిళా రిజర్వేషన్ బిల్లుపై కృషి చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ప్రశంసించారు. స్త్రీని గౌరవించే భారతీయ సంప్రదాయంలో 33 శాతం రిజర్వేషన్ బిల్లు ద్వారా వారికి రాజకీయ ప్రాముఖ్యత దక్కుతుందని ఆమె అన్నారు. 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు దిశగా అన్ని పార్టీలతో సమన్వయం చేస్తున్న ప్రధానమంత్రిని అభినందించారు. మోదీ ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా మహిళల గౌరవానికి నిరంతరం ప్రాధాన్యత ఇస్తోందని, ఈ బిల్లు విజయవంతంగా, అమలు కావడానికి అన్ని రాజకీయ పార్టీల ఎంపీలు మద్దతు ఇవ్వాలని కోరారు.

**డెస్క్**

**TPCC:**

ములుగులో ఈరోజు జరిగిన డిసిసి కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమానికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... కార్యకర్తల కష్టమే

కాంగ్రెస్ పార్టీకి అసలైన బలమని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

బైట్ ... సీతక్క

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు కాబట్టే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి పట్టం కట్టారని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

PTC, MLG

**అడ్లూరి లక్ష్మణ్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, ఆదిశ్రీనివాస్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చిత్తశుద్ధితో పని చేస్తున్నామని అన్నారు.

బైట్ ... అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పిటిసి, జగిత్యాల

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 11TH APRIL, 2026**
**MSV:BL (Released at 16:00)**
**PAGE NO: 01**

**KTR:** During a BRS party workers' meeting in Ibrahimpatnam, Working President K.T. Rama Rao criticized Chief Minister Anumula Revanth

Reddy, labeling him a leader who has deceived every section of society. While felicitation newly elected municipal chairpersons, councillors, and sarpanches, KTR asserted that the people of Telangana would ultimately reject both the Chief Minister and the Congress party. He emphasized that political power is transitory and accused Revanth Reddy of governing with an arrogance that ignores this reality. Warning against undemocratic governance, KTR remarked that the Chief Minister might face total isolation once out of office. He concluded by stating that the public would inevitably teach the current administration a significant lesson for its failures and dismissive attitude toward the electorate. DESK 11

**SRIDHAR BABU :** IT and Industries Minister Duddilla Sridhar Babu announced that Hyderabad has become the preferred destination for global finance giants to establish their Global Capability Centers (GCCs). During a meeting with representatives from New York-based PICO Technology, attended by Minister Komatireddy Venkat Reddy, the company proposed setting up a GCC through its subsidiary, PICO Technology India. The Minister highlighted that Hyderabad's skilled talent pool, world-class infrastructure, and lower traffic and pollution levels compared to Bengaluru and Mumbai are major attractions. He noted that office occupancy stands at 73%, significantly higher than Mumbai's 52%. Sridhar Babu emphasized that the government is implementing long-term infrastructure plans for the next twenty years to ensure the city remains a competitive global hub for technology and financial services. DESK 12

**TGIC**: The Telangana Innovation Cell (TGIC) successfully hosted the 'Innovation Panchayat' at the Nalgonda IT Tower on April 11, 2026, to empower rural talent. Led by TGIC CEO Meraj Faheem and attended by Nalgonda Collector Badugu Chandrashekhar, the event bridged the gap between local entrepreneurs from Nalgonda, Yadadri, and Suryapet and Hyderabad's elite startup ecosystem. Over 60 innovators, students, and small business owners engaged with 12 expert mentors to discuss fundraising, prototyping, and marketing strategies. By bringing high-

level guidance and government support directly to these districts, TGIC aims to ensure that geographical distance does not hinder creative minds. This initiative marks a significant step in democratizing the startup culture and fostering grassroots innovation across the state's agricultural and healthcare sectors. PTC/NL



**NARI SHAKTI** : At a press conference held at the BJP state office, National Vice President and MP DK Aruna lauded Prime Minister Narendra Modi for the historic introduction of the "Nari Shakti Vandan Adhiniyam." She emphasized that while Indian culture has always revered women, the 33% reservation bill finally provides them with the political significance they deserve. Aruna criticized previous governments for their lack of sincerity regarding women's quotas and commended the Prime Minister for coordinating with all parties to move toward implementation by the 2029 elections. She highlighted that the Modi government has consistently prioritized women's dignity through various welfare programs. Concluding her remarks, she urged MPs across all political affiliations to support the bill to ensure its successful and meaningful realization. DESK 11

**KISHAN REDDY :** Union Minister G. Kishan Reddy distributed essential equipment to persons with disabilities at Karthika Gardens in Lalapet, marking the 200th birth anniversary of Mahatma Jyotirao Phule. Representing the central government, he provided items worth approximately 2 crore across the Secunderabad constituency, including battery-operated tricycles, wheelchairs, hearing aids, and smartphones. Highlighting Prime Minister Modi's commitment to the marginalized, the Minister noted that reservations for the disabled in education and employment have increased from 3% to 4%. Furthermore, legal protections similar to the SC/ST Act have been implemented to prevent harassment. The government is also investing significantly in accessible

infrastructure, such as specialized ramps and facilities at public transport hubs and offices, ensuring that the welfare of the disabled remains a top priority. DESK 12

**INTERMEDIATE RESULTS:** The Telangana Board of Intermediate Education has confirmed that the results for both first and second-year examinations will be released this Sunday. Board Secretary Krishna Aditya announced that approximately 9.5 lakh students who appeared for the annual exams, held between February 26 and March 18, can soon access their scores. Students can view and download their marks memo by entering their hall ticket numbers on the official website at www.tgbie.cgg.gov.in. This announcement brings clarity to thousands of candidates awaiting their outcomes across the state. The board has ensured that the digital infrastructure is ready to handle the heavy traffic on the results day, allowing students to check their performance with a single click. DESK 10



**DISTRICT PHULE:** The birth anniversary of Mahatma Jyotirao Phule was celebrated grandly in Bhongir town of Yadadri Bhuvanagiri district today. Government Whip and Alair MLA Birla Ailaiah, alongside Bhongir MLA Kumbam Anil Kumar Reddy, paid floral tributes at Phule's statue. They honored his lifelong struggle for the education, equality, and rights of marginalized communities, describing his immense contributions to the nation as invaluable for building a more just and inclusive society

Mahatma Jyotirao Phule's birth anniversary was celebrated grandly across Rajanna Sircilla district, with floral tributes paid to his statues and portraits in various towns. District Collector Garima Agrawal honored Phule at the Collectorate and distributed sweets to mark the occasion. In Sircilla, Government Whip Adi Srinivas and Congress leader KK Mahender Reddy offered tributes to the statues of Jyotirao and

Savitribai Phule, emphasizing the couple's enduring legacy in social reform.

On the occasion of Mahatma Jyotirao Phule's 200th birth anniversary, Bhadadri Kothagudam Collector Ankit paid floral tributes to his portrait. He honored Phule as a visionary reformer who pioneered social equality, women's education, and empowerment. The Collector emphasized Phule’s lifelong dedication to providing social justice and uplifting the marginalized sections of society.

Government Advisor Mohammed Shabbir Ali honored Mahatma Jyotirao Phule on his 200th birth anniversary in Kamareddy. He described Phule as a pioneering reformer who fought against caste discrimination and inequality. Ali emphasized that Phule’s lifelong commitment to education and social justice remains a guiding light for building an egalitarian society.

Nizamabad Collector Ila Tripathi lauded Mahatma Jyotirao Phule's immense contributions to eradicating social evils and overcoming historical restrictions. Alongside Urban MLA Dhanpal Suryanarayana Gupta and Mayor K. Umaran, the Collector offered floral tributes at Phule's statue in Vinayak Nagar. Following this, the District BC Development Department organized the official birth anniversary celebrations at the Munnuru Kapu Kalyana Mandapam in Dubba to honor the great social reformer's legacy. **PTC’s/ Bhongir, Rajanna Sircilla, Kothagudam, Kamareddy, Nizamabad** 31



**JYOTIRAO PHULE** : Speaking as the chief guest at Mahatma Jyotirao Phule’s bicentenary celebrations at Ravindra Bharathi, Deputy Chief Minister Bhatti Vikramarka Mallu warned that constituency delimitation based strictly on the 2011 Census could threaten the existence of southern states. He emphasized that the state government prioritizes people-centric budgeting and is currently considering a BC

Sub-Plan to further social justice. Highlighting Phule's legacy, the Deputy Chief Minister recalled the reformer's pioneering work in women's education and his struggle against caste discrimination. He also alerted the public that feudal forces are attempting to regroup against pro-people policies, urging the Bahujan community to unite and protect the current government. He concluded by reaffirming the administration's firm commitment to equality and social transformation despite ongoing challenges. DESK 12

**TPCC** : TPCC President Mahesh Kumar Goud was accorded a grand welcome with a massive rally and garland in Mulugu for the District Congress Committee (DCC) executive meeting. Minister Seethakka, MP Balaram Naik, and MLA Tealla Venkatrao joined DCC President Ashok in welcoming him. After inaugurating the session with a lamp-lighting ceremony, Mahesh Kumar Goud administered an oath to the executive members, urging them to strengthen the party. During the meeting, he highlighted the government's achievements, including free bus travel for women and the distribution of fine rice, while criticizing the previous administration for leaving a heavy debt burden. He also emphasized the government's commitment to local development, specifically mentioning the allocation of funds for the Devadula project and the establishment of medical and nursing colleges in the district. PTC/MULUGU 12



**HEADLINES:**

1. Telangana Celebrates Mahatma Jyotirao Phule Jayanti: Union Minister Kishan Reddy paid floral tributes to the visionary reformer, while Deputy CM Bhatti Vikramarka Mallu honored Phule's pioneering contributions to women's education and his relentless struggle against caste discrimination.

2. BRS Working President KTR Terms Congress Government Undemocratic: Issuing a stern warning against the current administration, KTR remarked that the Chief Minister risks total political isolation once out of office due to his allegedly arrogant and undemocratic leadership.

3. IT and Industries Minister Duddilla Sridhar Babu Calls Hyderabad a Premier Destination: He highlighted the city's rise as a preferred location for international finance giants to establish Global Capability Centers.

4. MP DK Aruna Lauds PM Narendra Modi for the "Nari Shakti Vandan Adhiniyam": She asserted that the 33% reservation bill finally grants women the political significance and institutional representation they deserve.

**ORDER:**

KISHAN REDDY - JYOTIRAO PHULE – DISTRICT PHULE'S – KTR **BREAK**
SRIDHAR BABU – NARI SHAKTI – TGIC – TPCC – INTERMEDIATE RESULTS – OTHER ITEMS IF ANY ………